# వా సత్వం

**పురోహితులు ఋగ్వేదం చద వుతున్నారు. బంధుమిత్రులంద హా వేదిక దగ్గర గుమికూడారు. శ ం తల మాత్రం దూరంగా కుర్చీ లో కూర్చుని అక్కడనుంచే చూ సా గింది. ఆమె చిన్న ఆడపడుచు కొ కు ఉపనయనం జరుగుతూంది.**

'తనకు వయసు మీదపడుతోంది. మరో రెం ళ్ళు పోతే తనకు అరవై నిండుతుంది. మునుపటిలా పెళ్ళిళ్ళకూ, ఫంక్షన్స్‌కూ వచ్చి ఉత్సాహంగా తిరిగే శ తగ్గిపోతూంది' అనుకొంది శకుంతల. ఈమధ్య కొంతసేపు ఒకచోట కూర్చుంటే కాళ్ళు పట్టేసి లేవలేకపోతోంది ఆమె.

ఉపనయనం పూర్తయింది. అందరూ టిఫిన్లు తినడానికి డైనింగ్ హాలు వైపు వెళ్తున్నారు. వాచ్‌లో టైం చూసింది. ఎనిమిది కావస్తూంది. ఆమెకూ ఆకలి వేస్తూంది. తనూ డైనింగ్ హాలుకు వెళదామంటే లేచి నిలబడలేకపోతోంది. ఆమెకు సమీపంలో కొంతమంది కుర్రాళ్ళు నిలబడి మాట్లాడుకొంటున్నారు. వాళ్ళ సహాయం కోరదామని అనుకొంటే ఒక్కరూ ఆమె వైపు చూడటం లేదు. 'వాళ్ళేమో, వాళ్ళ మాటలేమో, వాళ్ళ నవ్వులేమో. ఆ కుర్రాళ్ళలో చాలామంది తనకు బంధువులే. మొన్నటివరకూ 'అత్తా' అంటూ తన వెనక తిరిగిన వాళ్ళే. ఈరోజు కొస్త వయసొచ్చేసరికి తన గురించి పట్టించుకొనే అవసరం, ఓపిక వాళ్ళకు లేదు' అనుకొంది.

ఆమెకు రామకృష్ణ గుర్తొచ్చాడు. అతను ఆమెకు దూరపుబంధువు. 'రామకృష్ణ ఏ ఫంక్షన్‌కు వచ్చినా అందరితో మాట్లాడతాడు. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటాడు. పెద్దవాళ్ళలో పెద్దగా, చిన్నవాళ్ళతో న్నగా బాగా కలిసిపోతాడు. ముఖ్యంగా తనంట ఎంతో యిష్టం అతనికి. అతని భార్య రెండు పురుళ్ళ తను దగ్గరుండి సహాయం చేసింది. ఆ కృతజ్ఞత తనికి ఈరోజూ ఉంది. ఇలా ఫంక్షన్స్‌లో కలిస్తే తన చెయ్యి పట్టుకొని భోజనశాలకు తీసుకెళ్ళడం, తను ంటికి బయలుదేరితే ఆటో పిలుచుకు రావడం వం పనులన్నీ చేసేవాడు. ఈ ఫంక్షన్‌కు ఎందుకో మకృష్ణ రాలేదు. అతను మదనపల్లిలో ఉన్నా తి పతిలో జరిగే బంధువుల ఫంక్షన్‌ల కన్నిటికీ తప్ సరిగా హాజరయ్యేవాడు. చాలాసార్లు భార్యను కూ పిలుచుకొని వచ్చినా, ఆమెకు వీలులేకుంటే తను మాత్రం తప్పకుండా వచ్చేవాడు. రామకృష్ణ లేని లోట ఈరోజు తెలుస్తూంది తనకు' అనుకొంది శకుంతల.

ఇంతలో ఆమె ృష్టి లోపలికి వస్తున్న యువకుడిపై పడింది. ఇరవై ఏళ్ళుంటాయి అతనికి. అతను లోపలకు రాగానే ర్రాళ్ళందరూ అతని వైపు నడిచారు. అతను న వ్వుతూ, అందరినీ పలకరిస్తూ, చేతులు కలుపుత మాట్లాడుతున్నాడు. 'అతన్ని ఎక్కడో చూసింది. ని ఎవరో గుర్తుకు రావడం లేదు' అనుకొంది శకుంత.

కొంతసేపటి త ్వాత ఆ అబ్బాయి శకుంతల దగ్గరకు వచ్చి "బాగున రా అత్తా" అన్నాడు.



"బాగున్నాన నాయనా. ఇప్పుడేనా రావడం" అంది, 'నీవెవరు నాయనా' అని అడిగితే నొచ్చుకుంటాడని.

"అవునత్తా, మొదటి బస్సు మిస్సయ్యాను. అందువల్ల ఆల ం అయింది"

"అమ్మా, నా ్న రాలేదా?"

"అమ్మకు జ రం. నాన్న అమ్మకు తోడుగా ఉండి నన్ను పంపారు"

అతను వెళ్ళి ోయాడు. అందరూ టిఫిన్ తినడానికి వెళ్ళారు. త గురించి పట్టించుకొనే వాళ్ళే లేకపోవడంతో ఆమె క ళ్లో నీరు తిరిగింది. ఒకరిద్దరు వచ్చి టిఫిన్‌కు రమ్మ పిలిచి వెళ్ళిపోయారు. నిలిచి ఆమె సమస్య ఏమిట తెలుసుకోలేదు.

ఆ అబ్బాయి మళ్ళీ వచ్చాడు.

"మీరు టిఫిన్ తినలేదా అత్తా" అని అడిగాడు. ఇక సిగ్గుపడి లాభం లేదని అతనితో తను లేవలేనని, మరో మనిషి ఆసరా అవసరమని చెప్పింది.

"మరి ఆ మాట యిందాకే చెప్పవచ్చుగా అత్తా. తొమ్మిదవుతూంది. ఆకలిగా లేదూ" అంటూ ఆమె చెయ్యి పట్టుకొని లేపి డైనింగ్ హాలుకు తీసుకెళ్ళాడు. ఆమె కుర్చీలో కూర్చుని "నువ్వూ తిను నాయనా. ఇక నేను నడవగలను" అంది ఆప్యాయంగా అతన్ని చూస్తూ.

"నేను తినడం అయింది. మీరు కానివ్వండి" అని వెళ్ళిపోయాడు. పది నిమిషాల తర్వాత వచ్చి ఆమె తినడం పూర్తయ్యాక చేయి పట్టుకొని హాల్లోకి పిలుచుకువచ్చి కూర్చోబెట్టాడు, ఆమె వద్దన్నా వినకుండా.

"చాలా సహాయం చేశావు నాయనా. నువ్వు ఎవరో గుర్తు తెచ్చుకోలేక పోతున్నాను. ఏమనుకోకు. ఎవరి బిడ్డవు నీవు?" అని అడిగింది.

"ఫర్వాలేదు. నేను గత అయిదేళ్ళుగా చెన్నైలో చదువుకొంటున్నాను. కనుక మీరు ఈమధ్య నన్ను చూసి ఉండరు. చిన్నప్పట్నుంచీ మిమ్మల్ని చూస్తున్నాను కనుక, మీలో పెద్దగా మార్పు లేదు కనుక నేను తేలికగానే మిమ్మల్ని గుర్తుపట్టాను. మదనపల్లిలో ఉంటున్న రామకృష్ణ మీకు తెలుసుగా! వారి అబ్బాయిని నేను" అన్నాడు అతను.

ఒక్కసారిగా శకుంతల ముఖం విప్పారింది ఆనందంతో.

"రామకృష్ణ బిడ్డవా నువ్వు? నీ పేరు ముకుందం కదూ. బాగా పొడుగు పెరిగావు కాబట్టి గుర్తుపట్టలేకపోయాను. చాలా సంతోషం నాయనా. ఏం చేస్తున్నావు నువ్వు?"

"ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాను" అని ఆమె భర్త గురించి, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నాడు.

అతను వెళ్ళిపోయాక 'ఆ తండ్రి బిడ్డ కాబట్టే ఆ సుగుణాలే వచ్చాయి ఈ అబ్బాయికి కూడా. పెద్దలంటే గౌరవం, ఇతరుల గురించి పట్టించుకునే ఓపిక, సహాయం చేసే గుణం తండ్రినుంచి పుణికి పుచ్చుకొన్నాడు. తల్లిదండ్రులు ఎలా ప్రవర్తిస్తే పిల్లలూ అలాగే ప్రవర్తిస్తారు. పిల్లల ప్రవర్తన బాగుండాలంటే తల్లిదండ్రులు తమ ప్రవర్తన గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది' అనుకొంది శకుంతల.

**-ఎస్.ఎన్.చంద్రశేఖర్**
(చిత్తూరు)